# బీఆర్ఎస్ హయాంలోనే సుపరిపాలన



ప్రచారంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు తిలకం దిద్దుతున్న మహిళ



మంత్రిని ఎత్తుకొని ఊరేగిస్తున్న నాయకులు



మంత్రి ప్రచారానికి భారీగా హాజరైన జనం

- ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు
- హైదరాబాద్ తరహాలో పాలమూరు అభివృద్ధి
- ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- జిల్లా కేంద్రంలో ఎన్నికల ప్రచారం

మహబూబ్‌నగర్ టౌన్, నవంబర్ 7 : ప్రతి ఇంటికీ సంక్షేమ పథకం అందించి సీఎం కేసీఆర్ సుపరిపాలన అందించారని ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని 18, 38వ వార్డు కమలా నెహ్రూకాలనీ, ప్రేమ్‌నగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గీతా హోటల్ నుంచి మంత్రికి వార్డు ప్రజలు, కౌన్సిలర్లు, మహిళలు ఘన స్వాగతం పలికారు. వీధుల్లో పాదయాత్రలో జనం పెద్ద ఎత్తున మంత్రితో కలిసి నడిచారు. ప్రేమ్‌నగర్‌లో మంత్రి మాట్లాడుతూ 60ఏండ్లలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. కనీస అవసరాలైన తాగునీరు, విద్యుత్ అందించలేని దౌర్భాగ్యపు పరిస్థితులను అనుభవించామన్నారు. ఇప్పుడిప్పుడే బాగుపడుతున్న తెలంగాణ అభివృద్ధిని వెనక్కి తీసుకెళ్లేందుకు మోసపూరిత హామీలతో వస్తున్నారని, వారిని నమ్మితో గోసపడడం ఖాయమన్నారు. నిరంతరం మీతోనే ఉండి సేవకుడిలా పనిచేస్తానని తెలిపారు. తెలంగాణ ఏర్పాటు తర్వాతే పాలమూరు పచ్చబడిందన్నారు. తాగు, సాగునీటితో పాటు పట్టణంలో ఎవరూ ఊహించని అభివృద్ధి చేశామన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలంతా ఆదరిస్తున్నారని, సీఎం కేసీఆర్ చెప్పాడంటే చేసిచూపిస్తారన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు కేవలం ఓట్ల రాజకీయం చేస్తున్నారని, ఎన్నికల తర్వాత వారు అడ్రస్ లేకుండా పోతారన్నారు. అలాంటి వారిని నమ్మి మోసపోవద్దని కోరారు. మహబూబ్‌నగర్ పట్టణాన్ని ఇప్పటికే సుందరంగా తీర్చిదిద్దామని, హైదరాబాద్ తరహాలో రూపుదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం 37వ వార్డు పరిధిలోని సద్దల గుండు, రైల్వేస్టేషన్ ఏరియా, 39వ వార్డు రాజేంద్రనగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్‌రహెమాన్, కౌన్సిలర్లు, కిశోర్, బాలీశ్వరి, నాయకులు హనీఫ్‌అహ్మద్, ఇక్బాల్, వాహెద్‌తాజ్, సమద్‌ఖాన్, రాంచందర్‌జీ, పుర్ణచందర్, వెంకట్రాములు, సాయిలు పాల్గొన్నారు.

**గులాబీ ప్రచార జోరు..**

జిల్లా కేంద్రంలోని 37వ వార్డు సద్దలగుండు, రైల్వేస్టేషన్, 39వ వార్డు రాజేంద్రనగర్‌లో మంగళవారం రాత్రి నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు అడుగడుగునా జననీరాజనం పలికారు. గజమాలతో సన్మానించారు. వేలాది మంది ప్రచారం ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి పి.చంద్రశేఖర్, నాయకులు సాయిలు, హనీఫ్ అహ్మద్, జావిద్‌బేగ్, రాజశేఖర్ పాల్గొన్నారు.

**బీజేపీ నాయకుల చేరిక..**

మహబూబ్‌నగర్ అర్బన్, నవంబర్ 7 : జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో వివిధ పార్టీలు, సంఘాల నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. జిల్లా కేంద్రంలోని 9వ వార్డు భాగ్యనగర్ కాలనీకి చెందిన బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు ప్రసాద్ ముదిరాజ్ ఆధ్వర్యంలో 50 మంది బీజేపీ నాయకులు, కౌన్సిలర్ ఎండీ ఖాజాపాషా ఆధ్వర్యంలో మోటర్‌లైన్ మెయిన్ కమిటీ అసోసియేషన్ సభ్యులు సయ్యద్ సోయబ్ హుస్సేన్, ఫరీద్, ఇలియాస్, షఫీ, ఫయాజ్‌తోపాటు 50 మంది, అలాగే మహబూబ్‌నగర్ మండలం దివిటిపల్లికి చెందిన సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో చెన్నయ్య, కృష్ణ, ఆంజనేయులు, బాలరాజుగౌడ్, వెంకటయ్య, మల్లేశ్, శ్రీనివాసులు, మమత, అరుణ, రంజాన్‌బీతోపాటు 30మంది మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. మాజీ మంత్రి పి.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు ఓటు అడిగే హక్కులేదు

- కొడంగల్ అభివృద్ధి చెందలేదని రేవంత్ చెప్పడం హాస్యాస్పదం
- ఎవరెన్ని జిమ్మిక్కులు చేసినా బీఆర్ఎస్ గెలుపు ఖాయం
- మీడియా సమావేశంలో మంత్రి మహేందర్‌రెడ్డి



మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన డీకే రాములు

కోస్గి, నవంబర్ 7 : తెలంగాణలో సీఎం కేసీఆర్ చేస్తున్న లభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ప్రజలు బీఆర్ఎస్‌కు బ్రహ్మరథం పడుతున్నారని, 60ఏండ్లు ప్రజలను హరిగోసకు గురిచేసిన కాంగ్రెస్‌కు ఓటు అడిగే నైతిక హక్కు లేదని భూగర్భ, గనుల శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం కోస్గి మున్సిపాలిటీ పరిధిలోని జాంద్ర కమ్యూనిటీ హాల్‌లో టీడీపీకి చెందిన డీకే రాములు, ఆయన అనుచరులు 100మంది మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేయడంతో నియోజకర్గం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. కొడంగల్‌లో ఈ ఐదేండ్లలో అభివృద్ధి ఏమీ లేదని రేవంత్‌రెడ్డి చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇక్కడి ప్రజల గురించి ఒక్కనాడైనా పట్టించుకోని వ్యక్తి అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న కర్ణాటకలో 5గంటల కరెంట్ ఇవ్వడం లేదని, ఆ ప్రాంత రైతులు నేరుగా తెలంగాణకు వచ్చి నిరసన తెలుపడం చూస్తుంటే ఆ పార్టీ చేపట్టిన అభివృద్ధికి నిదర్శనమన్నారు. ఈనెల 9న పట్నం నరేందర్‌రెడ్డి నామినేషన్ వేస్తున్న సందర్భంగా మంత్రి కేటీఆర్ వస్తున్నట్లు తెలిపారు. నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు. సమావేశంలో ఈజీఎస్ స్టేట్ డైరెక్టర్ ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ శిరీష, సింగిల్ విండో వైస్ చైర్మన్ వేణుగోపాల్, కౌన్సిలర్లు శ్రీను, బాలేశ్, జనార్దన్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు మ్యకల రాజేశ్, నాయకులు ఓంప్రకాశ్, వరప్రసాద్, వెంకట్‌నర్సింహులు పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా అభివృద్ధి

- ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం
- దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



చిన్నచింతకుంట మండలంలో మాట్లాడుతున్న ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

దేవరకద్ర రూరల్ (చిన్నచింతకుంట), నవంబర్ 7 : ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాల్లో ప్రతి కుటుంబం ఏదో విధంగా లబ్ధిపొందిందని, పార్టీలకతీతంగా అన్ని విధాలుగా అభివృద్ధి చేశామని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం చిన్నచింతకుంట మండలంలోని నెల్లికొండి, సీతారాంపేట్, దమగ్నాపూర్, ఉంద్యాల గ్రామాల్లో జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పదేండ్లలో ఊహించని అభివృద్ధి చేశామని, మరోసారి ఆదరిస్తే మరింత అభివృద్ధి చేస్తామన్నారు. అనంతరం నెల్లికొండికి చెందిన టీడీపీ మాజీ సర్పంచ్ సంసాన్‌తోపాటు పలువురు బీజేపీ, కాంగ్రెస్‌కు చెందిన నాయకులు, అమ్మాపూర్ బీజేపీ కార్యకర్తలు 30మంది, దమగ్నాపూర్‌కు చెందిన బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చే రారు. అభివృద్ధిని చూసే పార్టీలో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు అధికారమిస్తే కన్నీళ్లే..

- 60ఏండ్లు పాలించి తెలంగాణను ఆగం చేసిండ్రు
- బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి
- కరెంటు, నీటి కష్టాలు తొలగించినం
- ఇంటింటి ప్రచారంలో జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



ప్రచారంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి హారతి పడుతున్న మహిళలు

జడ్చర్ల టౌన్, నవంబర్ 7 : పొరపాటున కాంగ్రెస్ ప్రభుత్వమొస్తే మళ్లీ ప్రజలకు కన్నీళ్లు తప్పవని, ఆలోచించి ఓటు వేయాలని జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 13, 22వ వార్డుల్లో ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ముందుగా బంగారు మైసమ్మ ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేసి ప్రచారాన్ని ప్రారంభించారు. చైతన్యనగర్‌కాలనీ, పాతబజార్ ఆంజనేయస్వామి ఆలయం ప్రాంతాల్లో మహిళలు ఎమ్మెల్యేను స్వాగతిస్తూ తిలకం పెట్టి హారతులు పట్టారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాకే తమకు తాగునీటి, కరెంటు కష్టాలు తీరాయని మహిళలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి ఇంటికీ తిరుగుతూ ప్రభుత్వ పథకాలపై ఆరా తీశారు. వృద్ధులు, చిన్నారులను ఆప్యాయంగా పలుకరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మి, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## అన్నివర్గాల అభ్యున్నతికి కృషి

- నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు



బీఆర్ఎస్‌లో చేరిన నాయకులతో ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

నారాయణపేట, నవంబర్ 7 : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే అన్నివర్గాలకు సముచిత న్యాయం చేకూరిందని ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో దామరగిద్ద మండలం కాంగ్రెస్ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు ఓంప్రకాశ్‌తోపాటు సీనియర్ నాయకులు చంద్రమౌళి, ప్రకాశ్ బీఆర్ఎస్‌లో చేరారు. అలాగే మరికల్ మండలం కాంగ్రెస్ పార్టీకి చెందిన శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీలు సౌభాగ్యలక్ష్మి, ఆనంద్‌కుమార్, పట్టణానికి చెందిన నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు విఠల్‌రావు ఆర్య, నాయకులు చంద్రకాంత్, ప్రతాప్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు విజయ్‌సాగర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసే బీఆర్ఎస్‌లో చేరికలు

- మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మక్తల్ టౌన్, నవంబర్ 7 : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి గులాబీ పార్టీలో చేరుతున్నారని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మక్తల్ మండలం మంథన్‌గోడ్‌కు చెందిన నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 300మంది కార్యకర్తలు మంగళవారం మంథన్‌గోడ్‌లో ఎమ్మెల్యే చిట్టెం సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అలాగే మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు 30 మంది బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో చిట్టెం సుచరితారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, పస్పుల సర్పంచ్ దత్తప్ప, బీఆర్ఎస్ నాయకులు ఆశిరెడ్డి, రామకృష్ణారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, సుదర్శన్‌గౌడ్, ఆశన్న, వెంకటయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన నాయకులతో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి